# ప్రక్షాళనం

వెన్న జగదీష్

ఉదయం మెలకువ రాగానే, ఆ రోజు ప్రత్యేకత గుర్తుకొచ్చి సుబ్రహ్మణ్యం హృదయం ఆనందంతో నాట్యం చేసింది. తన అయిదేళ్ళ సర్వీసులో మున్నెన్నడూ రాని గొప్ప అవకాశం తనకీ రోజు లభించింది. అనుకున్నది అనుకున్నట్లుగా జరిగితే ఒకటి కాదు, రెండు కాదు, సుమారు అరవై వేల రూపాయలతో లక్ష్మీదేవి ఈ సాయంత్రం తన ఇంట గృహ ప్రవేశం చేస్తుంది.

అరవై వేలంటే - మాటలా...

సుమారుగా ఇరవై నెలల జీతం. అప్పనంగా అంత డబ్బు ఈవేళ తన హస్తగతం కాబోతుంది. అందు కొరకు తనేమీ పెద్దగా కష్టపడనక్కరలేదు. కేవలం కొన్ని కాగితాల మీద సంతకం పారేసి, కొందరు అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి ఎం.డి.కి రికమండ్ చేస్తే చాలు. ఎవరి పేర్లు ఎన్నిక చేయాలో జాబితా ముందే తన చేతి కందింది.

ఆ రోజు సుబ్రహ్మణ్యం ఆఫీసులో టెక్నీషియన్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగబోతున్నాయి. సుబ్రహ్మణ్యం ఆ ఇంటర్వ్యూ బోర్డుకు ఛైర్మన్. తనతోపాటు మరి ఇద్దరు. బోర్డు మెంబర్లుగా ఉంటారు. ఒక్కో పోస్టు పదివేల రూపాయల చొప్పున ఎప్పుడో అమ్మడం జరిగింది. ఎందుకైనా మంచిదని ముందు జాగ్రత్తగా ఆఫీసుతో ఎలాంటి సంబంధం లేని మూడో వ్యక్తి ద్వారా తనకు డబ్బు అందేట్లుగా ఏర్పాటు చేసుకున్నాడు సుబ్రహ్మణ్యం. బోర్డు మెంబర్లతోపాటు పంచవలసినందరికి వాటాలు పంచగా తనవంతు అరవై వేల రూపాయలు తేలింది.

రోజూ టివిలో "హీరో హోండా" అడ్వర్టయిజ్‌మెంటు చూచినప్పుడల్లా సుబ్రహ్మణ్యం మనసు విలవిలలాడేది. డబ్బు చేతికందగానే ముందుగా తన డొక్కు స్కూటర్ మూటకట్టేసి మోటారు సైకిలుకు డబ్బు కట్టి రావాలి. ఆ ఆలోచన రాగానే ఉత్సాహంగా పక్క మీది నుంచి లేచి "ఎన్నాళ్ళో వేచిన ఉదయం... ఈనాడే...." ! పాడుకుంటూ బాత్రూంలో దూరాడు సుబ్రహ్మణ్యం.

* * * *

సుబ్రహ్మణ్యం స్నానం ముగించి వచ్చేసరికి, "ఏమండీ ! మామగారు ఉదయాన్నే బట్టలు సర్దుకుని, మీ తమ్ముడి దగ్గరికి వెళ్తానని చెప్పమని పని మనిషితో చెప్పి వెళ్ళిపోయారట. అది కూరగాయల మార్కెట్టు నుంచి ఇప్పుడే వచ్చి, ఈ సంగతి నాతో చెప్పింది" పరుగుతో వచ్చి చెప్పింది సుబ్రహ్మణ్యం భార్య జయలక్ష్మి.

తనింత వరకూ ఊహాలోకంలో విహరిస్తూ గమనించలేదు గాని ప్రతి నిత్యం తను నిద్ర లేచేసరికి పూజ గదిలో నుంచి నాన్న గారు పఠించే దేవీ స్తోత్రాలుగాని, గణగణమని ఘంటానాదం గాని ఈవేళ విన్పించలేదు. అగరువత్తుల సుగంధ పరిమళం ముక్కు పుటాలకందలేదు.

"నువ్వు నాన్నగారితో ఏదైనా విషయంలో గొడవగాని పడలేదు గదా" ! అడిగాడు భార్య నుద్దేశించి.

"నేనెందుకు మామ గారితో గొడవ పడతానండీ! ! తెలిసే అడుగుతున్నారా"


అనాలోచితంగా అడిగాడే గాని జయలక్ష్మి సంగతే తనకు తెలియనిది కాదు. మామగారిని, కన్న తండ్రితో సమానంగా చూసే సంస్కారం ఆమెది. ఇన్నేళ్ళుగా ఆమె ప్రవర్తనలో ఏనాడూ రవ్వంత పొరపాటు తాను చూడలేదు. ఆమెను అనుమానించటం అవివేకం.


"రాత్రి భోజనాలయ్యిం తర్వాత చాలా సేపటి వరకూ మామగారు పిల్లల గదిలో వాళ్ళకు పాఠాలు చెబుతూ గడిపారు. ఆ తర్వాత ఆయన తన గదికెళ్ళి పడుకున్నట్లు కూడా లేదు. రాత్రి వేసిన పక్క ఏమాత్రం నలగకుండా అలాగే ఉంది. జగ్గులో పెట్టిన నీళ్ళు పెట్టినట్లుగానే ఉన్నాయి. ఉదయం కనిపించకపోయేసరికి రోజూల వాకింగ్‌కు వెళ్ళి ఉంటారు. ఎందుకనో ఈవేళ ఆలస్యమై ఇంకా తిరిగి రాలేదనుకున్నాను. నా కెందుకో అనుమానంగా ఉందండీ" !

నాన్న గారు ఇలా తమతో చెప్పా పెట్టకుండా ఎందుకెళ్ళి పోయారో సుబ్రహ్మణ్యానికి కూడా అర్థం కాలేదు. ఈ ఉగాది పండుగ ఇక్కడే గడుపుతానని కూడా తనతో అన్నారు. మరెందుకిలా అకస్మాత్తుగా మనసు మార్చుకున్నారు? పోనీ తమ్ముడి మీద మనసు మళ్ళింది, అనుకుందామంటే ఆయన తమ్ముడి నుంచి వచ్చి పట్టుమని పది రోజులు కూడా కాలేదాయె !

సుబ్రహ్మణ్యం కొడుకూ, కూతుర్ని దగ్గరికి పిలిచి అడిగితే తెలిసింది. నాన్నగారు రాత్రి పిల్లలకు పాఠాలు చెబ్తూ, ఎందుచేతనో మధ్యలోనే ఆపేసి, ఇక వాళ్ళను చదువుకొమ్మని చెప్పి చాలా సేపటి వరకూ అలాగే వాలు కుర్చీలో కూర్చున్నారట. పిల్లలు కాసేపు చదువుకుని పడుకోబోతూ, "తాతయ్యా ! నువ్వింకా పడుకోవా? నిద్ర రావట్లేదా?" అనడిగితే ఏదో దీర్ఘాలోచనలో నిమగ్నమై ఉండి పలకనైనా లేదట.

అంటే నాన్నగారు ఏదో చెప్పుకోలేని విషయంతో తీవ్రంగా మథనపడుతున్నారు. అందుకే రాత్రంతా బాగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారన్న మాట. కాని అంత బలమైన కారణం ఏమై ఉంటుందో ఎంతసేపు ఆలోచించినా, అర్థం కాలేదు సుబ్రహ్మణ్యానికి. ఏమైనా నాన్నగారు తనతో చూచాయగానైనా చెప్పి ఉంటే బావుండేది. అరగంట క్రితం వరకు ఉప్పొంగిన ఉత్సాహం చప్పున చల్లారిపోయి, "సరేలే ! ఆదివారంనాడు నేనే అక్కడికి వెళ్ళి విషయం కనుక్కొస్తాను గాని, నువ్వెళ్ళి టిఫిన్ పట్టుకురా" ! అని పురమాయించి, తాత్కాలికంగా ఆలోచనలకు స్వస్తి చెప్పాడు సుబ్రహ్మణ్యం.






టిఫిను, టీ ముగించి ఆఫీసుకు తయారవుతూ చొక్కా వేసుకుంటుండగా జేబులో పసుపు రంగులో ఏదో కవరు ఉండటం గమనించాడు. కవరు చించి, తెరిచి చూస్తే నాన్నగారు తన పేర్న రాసిన సుదీర్ఘమైన ఉత్తరమొకటి కనిపించింది అందులో.

* * * *

"చిరంజీవి సుబ్రహ్మణ్యాన్ని దీవిస్తూ,

"నా గురించి అనవసరంగా కలవరపడద్దు. నేను ఇలా ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోవటం మంచి పనికాదని తెలుసు. నా ఈ చర్య వెనుక నా నిర్ణయం ఉందే తప్ప, ఎవ్వరి ప్రోద్బలం లేదు. ఇందుకు ఎవరినీ నిందించ వలసిన పనిలేదు.

"నీకు తెలుసనుకుంటాను. మన వంశంలోగాని, బంధువుల్లోగాని నేనే మొట్టమొదటి చదువుకున్న వ్యక్తిని. అంతకుముందు మన వాళ్ళెవరికీ చదువు చెప్పించాలని కాని, నేర్చు కోవాలన్ని గాని ఊహ కూడా వచ్చేది కాదు. మొదటిసారి మా అమ్మ చదువు విలువ గ్రహించింది. స్తోమతకు మించిన పనయినా మాకు ఛదువు చెప్పించాలని నిర్ణయించుకుని, ఎందరు వారించినా వినకుండా మమ్మల్ని స్కూల్లో చేర్పించింది.

"మా నాన్న ఒంటెద్దు బండి బాడుగకు కట్టి, తెచ్చే సంపాదనతో కుటుంబం ఈడ్చటంలో అమ్మపడే అవస్థలు, ఆ పిన్న వయసులోనే నా మనస్సులో చెరగని ముద్రవేశాయి. ఎన్నోసార్లు అమ్మ తనకంటూ ఏమీ మిగుల్చుకోకుండా, వండిందంతా మాకే పెట్టి తను పస్తులుండటం నాకు తెలుసు. బాధల్ని సమస్యల్ని చిరునవ్వుతో బంధించి, నన్ను చదువుకొమ్మని ప్రోత్సహించేది. విద్య విలువ తెలియజెప్పేది.


"అమ్మ ఆరాటం అర్థం చేసుకున్న నేను, పట్టుదలతో చదివి స్కూలు ఫైనల్ పూర్తి చేశాను. ఇక పట్నం వెళ్ళి మరో రెండేళ్ళు పై తరగతులు చదివితే, చిన్న ఉద్యోగం సంపాదించుకుని, నా కాళ్ళ మీద నేను నిలబడవచ్చు. కాని ఆ రెండేళ్ళు గడవడం ఎంత కష్టం ! ఇక నుంచి నాన్న సంపాదనలో రెండు కుంపట్లు వెలగాలి. తల్లిదండ్రుల సమక్షంలో ఉండి చదివిన దానికి, ఒంటరిగా పట్నంలో ఉండి చదువుకోవటానికి చాలా తేడా ఉంది. పట్నంలో ఎంత చిన్న గది తీసుకున్నా దాని అద్దెకు, నా చదువుకూ పంపిన డబ్బు సరిపోక నానా తంటాలు పడేవాడిని. ఎంతెంత ఆర్థిక సమస్య లెదురైతే నాలో అంతంత చదువుపట్ల పట్టుదల పెరిగిందే కాని, అణుమాత్రం తగ్గలేదు.

"పట్నం మనుషులకు దాన, ధర్మాలు తెలియవని, వాళ్ళ హృదయాలు కఠినంగా ఉంటాయని చెప్పగా విని అపోహపడ్డాను. 'పురుషులందు పుణ్య పురుష'లున్నట్లు మా ఇంటి యజమాని రామస్వామి గారు, తన తోబుట్టువుగా నన్నభిమానించటం నా అదృష్టం. వయసులో నా కన్నా నాలుగేళ్ళు పెద్ద అయిన రామస్వామి గార్ని నేను 'అన్నయ్యా' అని సంబోధించే వాడిని.

"వంట తెలియని నేను ఎక్కువగా పచ్చడి మెతుకులతో భోజనం చేయటం మూలాన ఒకసారి విరేచనాలకు లోనై, నీరసించిపోయాను. ఈ విషయం తెలుసుకున్న రామస్వామిగారు నన్ను మందలించి, ఆనాటి నుంచి ప్రతిరోజూ వాళ్ళింట్లో వండిన కూరలు నాకు కూడా పంపించేవారు. మొదట్లో అలా తీసుకోవటానికి అభిమానపడినా మంచి మనస్సుతో, ముఖ్యంగా చదువుపట్ల నేను చూపుతున్న శ్రద్ధకు అబ్బురపడి, ఆ దంపతులు చూపుతున్న ఆదరాభిమానాలకు లొంగిపోయి, నిస్సంకోచంగా తీసుకోవటం అలవాటు చేసుకున్నాను. అటు తర్వాత పట్నంలో ఉన్నన్ని రోజులూ టిఫిననీ, పండుగనీ ఏదో నెపం మీద రోజుకోసారైనా వాళ్ళింట్లో చెయ్యికడగక తప్పలేదు నాకు. అమ్మ నాన్నల్ని వదిలి పట్నం వెళ్ళే ముందు పెట్టుకున్న బెంగంతా, అన్నా వదినల్లాంటి రామస్వామి దంపతుల ఆదరంతో పటాపంచలైపోయింది.

"ఇప్పుడిదంత రాసి నీకు విసుగు తెప్పిస్తున్నానని భావించొద్దు. నిన్న మధ్యాహ్నం భోజనం చేసి, కునుకుతీయబోతుండగా ఓ యువకుడు మనింటి కొచ్చాడు. బహుశా నీ కోసం వచ్చి ఉంటాడనుకొని సాయంత్రం రమ్మని చెప్పాను. "మీరు సుబ్రహ్మణ్యం తండ్రి గారనుకుంటాను. నేను మీ కోసమే వచ్చా"ననడంతో ఆశ్చర్యపోయి లోపలికి ఆహ్వానించాను. నేను పట్నంలో చదువుకునే రోజుల్లో అద్దెకున్న ఇంటి ఓనరు చిన్న కొడుకుననీ, పేరు సురేషనీ తననితాను పరిచయం చేసుకోవటంతో, ఆనందంతో రామస్వామి దంపతుల యోగక్షేమాలడిగాను.

"రామస్వామి గారు పోయి అయిదేళ్ళవుతున్నదట. అప్పటి నుంచి వ్యాపారం రోజు రోజుకి దివాలా తీసి రెండేళ్ళలో దుకాణం





ఏమాత్రం దిగులూ, గాబరా పద్ధిక, సరియైన, తేలికైన పద్ధతి ఉంది గనక.

గోద్రెజ్ పౌడర్ హెయిర్ డై

అలా చెప్పేచెయ్యకుండా వయసు ముప్పుతుందో క రోజు. అనుకోకుండా అక్కడక్కడ నెరిసిన జుట్టు కనిపిస్తుందొరోజున. పద్దిక దిగులు, పడద్దు గాబరా. గోద్రెజ్ పౌడర్ హెయిర్ డై ఉంది మరి అందుకోసమే, మీకోసమే. ఇది షాంపూ బేస్డ్ గనక, దానంతట అదే జుట్టులోకి పాకి, జుట్టులో ప్రతి పోగునూ ప్రకృతి సహజమైన తీరులో నల్లబరుస్తుంది. ఇక జుట్టు అలాగే భద్రంగా వుంటుంది.

గోద్రెజ్

'షాంపూ బేస్డ్' పౌడర్ హెయిర్ డై




జీవితమంతా యవ్వనం మీతోటే.

Mudra:B:GS:5374 TEL


## సుగంధ స్తంభం

ఉత్తర ఆఫ్రికాకు చెందిన 'మొరాకో' పట్టణంలోని కొటోబియా మసీదుకు చెందిన ఒక స్తంభం గత 700 సంవత్సరాలుగా తీయని సువాసనను వెదజల్లుతున్నది. క్రీ.శ. 1195లో సుల్తాను 'యాకూబ్ అల్ మన్సూరు'' స్పెయిన్ రాజైన "అల్ఫాన్స్" VIII ను యుద్ధంలో ఓడించాడు. ఆ విజయ చిహ్నంగా దైవ స్వరూపుడైన మహ్మద్‌కు ఒక మసీదును నిర్మింపజేశాడు. దానిలోని ఒక స్తంభానికి ప్రత్యేకంగా నిర్మాణంలో 960 గ్రంథుల "మస్క్" తైలాన్ని కలిపాడు. ఈ మస్క్ గ్రంథులు ఎడారి జింకలలోని ఉదరకోశంలో ఉంటాయి. ఇవి అత్యంత శ్రేష్ఠమైన సుగంధ తైలానికి ప్రసిద్ధి. ఇందువలన ఈ స్తంభం ఇప్పటికీ సువాసనను వెదజల్లుతూనే ఉంది.

వల్లాల సుషమ [బలపాల]

అమ్మివేయక తప్పలేదట. ఈ పరిస్థితి ముందే ఊహించిన తన అన్నయ్య మామగారి వ్యాపారంలో వాటాదారుడుగా చేరి భార్యాపిల్లలతో వేరు పడిపోయాడట. పాపం సురేష్ ఒక్కడే ఇంటి బాధ్యత తీసుకుని, దుకాణం అమ్మగా వచ్చిన సొమ్ముతో పాటు మరికొంత అప్పుచేసి తన ఇద్దరు చెల్లెళ్ళ పెళ్ళి జరిపించాడట. ఇప్పుడు తల్లికి వైద్యం చేయించటానికి, ఇల్లు గడవడానికి చాలా కష్టంగా ఉందని చెప్పారు.

"రామస్వామి లాంటి మంచి వ్యక్తి కుటుంబానికి ఈ పరిస్థితి కలగటం చాలా బాధ కలిగించింది నాకు. సురేష్ మొహమాట పడుతున్నా బలవంతాన భోజనానికి లేపాను. భోజనమైం తర్వాత బిడియపడుతూ తను వచ్చిన కారణం చెప్పి, సహాయాన్ని అర్థించాడు సురేష్.

"మీ ఆఫీసులో ఏదో ఉద్యోగానికి ఇంటర్వ్యూ కోసం వచ్చాడట. కాని పదివేల రూపాయలు లంచంగా ఇస్తేగాని ఉద్యోగం రాదని తెలిసిందట. బ్రతికుండగా వాళ్ళ నాన్నగారు తరచుగా, కష్టపడి పైకొచ్చి తాసీల్దారయ్యాడని పొగుడుతూ నా గురించి చెప్పటం గుర్తొచ్చి, నన్ను కలుసుకోవాలని మా ఆఫీసు కెళితే, ఆర్నెల్ల క్రితమే అనారోగ్య కారణంగా నేను వాలంటరీ రిటైర్‌మెంటు తీసుకున్నానని తెలిసిందట.

"అంతేకాదు అతనొచ్చిన ఇంటర్వ్యూకు బోర్డ్ ఛైర్మన్ అయిన నువ్వు, నా కొడుకేనన్న నిజం కూడా తెలిసి, అడ్రసు కనుక్కుని మన ఇంటికి వచ్చాడు. తన దగ్గర పదివేల రూపాయలు లేవని, కావాలంటే ఏలాగోలా ఒక రెండు వేలు అడ్వాన్సుగా ఇస్తానని మిగతా సొమ్ము నెలనెలా కొంత చొప్పున జీతంలో చెల్లిస్తానని చెప్పి, ఎలాగైనా తనకు ఉద్యోగమిప్పించమని నీకు సిఫారసు చేయమని నన్నభ్యర్థించాడు.

"నువ్వెవరికీ నయాపైసా ఇవ్వక్కర లేదు. ఈ విషయం మా వాడితో చెప్పి, ఆ లంచగొండి పేరు బయటపెట్టి, నీకు తప్పకుండా ఉద్యోగమొచ్చేలా చూడమని చెబుతానని" అతన్ని సంతోషపెట్టి పంపించేశాను.

"నిన్న నువ్వు పొద్దుపోయి వచ్చావు. నీ భోజనమైం తర్వాత సురేష్ విషయం నీకు చెప్పాలనుకున్నాను. అంతలోకే నేను అడగాలనుకున్న విషయం కోడలు నీకు చెప్పటం, అంత పిల్లల గదిలో ఉన్న నాకు వినిపించింది.

"సురేష్ కుటుంబానికి నేనెంత ఋణపడి ఉన్నానో, కోడలు నీకు విశదీకరించినా నువ్వు అర్థం చేసుకోక, "ఇలా ఋణాలు, అప్పులు అంటూ సెంటిమెంట్లకు పోతే ఇక జీవితమంత మన బ్రతుకులింతే! రాకరాక వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోపోతే ఎలా? నాలుగేళ్ళు తాసీల్దారుగా ఉండి నాన్న సంపాదించింది ఏముంది? ఆ కుర్చీలో నేను గనక ఒక్క ఏడాది కుర్చున్నా ఎంతైనా వెనకేసి ఉందును. అయినా నాన్నకు సహాయపడినారంటున్నావు గనక కావాలంటే, ఓ రెండువేలు తగ్గించి ఇవ్వమను అంతే" ! అనటం నన్ను నిర్ఘాంతపరిచింది.

"పేదింట్లో పుట్టి పేదరికం అనుభవించి

స్వయం కృషితో పైకెదిగిన నేను స్వార్థం కోసం పరులను పీడించి, డబ్బు ఎలా గుంజగలను? ఆ డబ్బుతో ఎలా వబ్బం గడుపుకోగలను? చదువుకుని, ఉద్యోగం చేయాలన్న అమ్మ కోరికను నిజం చేయాలన్నదే నా లక్ష్యం గాని అక్రమార్జన కాదుగా !

"నిన్న నీ మాటల ద్వారా సురేష్ చెప్పిన లంచగొండివి నువ్వేనని తెలుసుకుని సిగ్గుపడ్డాను. ఉద్యోగం దొరకనంత వరకు ఉద్యోగం వస్తే చాలనిపిస్తుంది. ఉద్యోగం వచ్చాక పైరాబడి దండిగా ఉండే పొజిషన్ కావాలనిపిస్తుంది. మనిషి ఆశకు అంతెక్కడా?

"అయినా నా కొడుకు లంచగొండి కావడం నేను సహించలేను. నేను మీకు చరాస్తి, స్థిరాస్తులేవీ సంపాదించి ఇవ్వలేదేమో? కాని ఏ కరెన్సీతో విలువ కట్టలేని విద్య ఏ ఆటంకమూ లేకుండా చెప్పించాను. మీరు చదివిన చదువుకు తగిన ఉద్యోగం మీకొచ్చింది. ఎలాంటి అన్యాయపు సంపాదనకూ ఆశపడనవసరం లేకుండా, సంతృప్తిగా జరుగు బాటయ్యేంత జీతం మీకొస్తుంది.

"ఒక్క సురేష్ నుంచే కాదు, మిగతా అభ్యర్థులెవ్వరి నుంచీ లంచం తీసుకోవద్దని నిన్ను ఆదేశించాలని ఉంది. కాని నిన్న కోడలితో నీ మాటలు విన్న తర్వాత నువ్వు నా మాటకు విలువిచ్చి, పాటిస్తావన్న నమ్మకం నశించింది.

"పోనీలే ! నా అభిప్రాయం నాతోనే ఉండనియ్యి. బలవంతాన నా ఆదర్శాలు నీకంట గట్టాలని నేననుకోవటం లేదు. కాకపోతే అక్రమంగా ఆర్జించిన సొమ్ముతో నాకు పెట్టే భోజనం, చేయించే వైద్యం నా కిష్టం లేదు. అందుకే నీ తమ్ముడి దగ్గరికెళ్ళాలని గట్టిగా నిర్ణయం తీసుకున్నాను. నీ తమ్ముడికి వచ్చే జీతం తక్కువయినా పోస్టు మాస్టారుగా వాడి న్యాయమైన సంపాదన నాకు సమ్మతమైంది. నా రాక వాడికి భారమవుతుందని నేననుకోవడం లేదు. ఒక వేళ అలాంటిదే జరిగితే వేణ్నీళ్ళకు చన్నీళ్ళ తోడన్నట్లు నా పెన్షన్ డబ్బు ఉండనే ఉంది.

"ఉంటాను.

"నీ తండ్రి చంద్రశేఖర్"

ఉత్తరం ముగించిన సుబ్రహ్మణ్యం కళ్ళల్లో లీలగా కన్నీళ్ళు. "నాన్నా ! నన్ను మన్నించు. పుట్టినప్పటి నుంచి కష్టాలకు, కన్నీళ్ళకు అర్థం తెలియక పెరిగిన నేను, మానవత్వం మరిచిపోయాను. నా తప్పు తెలుసుకున్నాను. వెంటనే ఆఫీసుకెళ్ళి తప్పు సరిదిద్దుకుంటాను. నీ కొడుకు ఎప్పటికీ నీ ఆదర్శాల మేరకు ఉంటాడే తప్ప, ఏనాటికీ దిగజారడని నిరూపిస్తాను".

ఈ నిర్ణయం తీసుకున్న సుబ్రహ్మణ్యంలో మళ్ళీ రెట్టింపు ఉత్సాహం.

"జయా ! సాయంత్రం నేనింటికి రాను. ఆఫీసు నుంచి తమ్ముడి దగ్గరికెళ్ళి, నాన్నను వెంటబెట్టుకుని రేపు ఉదయం వస్తాను" అంటూ సూట్‌కేసుతో గుమ్మం దాటుతున్న భర్తవంక అర్థంగాక విస్మయంతో చూస్తూండిపోయిందా ఇల్లాలు. ★

## పుస్తకాల ఆసుపత్రి



'ఏడబాయక ఎవుడూ వెన్నంటి తిరుగు పొచ్చెము లేని నేన్తముల్ పుస్తకములు' అన్నాడో పూర్వ కవి. అలాంటి పుస్తకాలు కూడా కాలక్రమంలో శిథిలమైపోతుంటాయి. కాలపురుషుని ప్రతాపం వల్ల కాలగర్భంలో కలిసిపోయిన అమూల్య గ్రంథా లెన్నో ఉన్నాయి. ఈ దుర్దశను నివారించడానికి ఇటలీ రాజధాని రోమ్‌లో ఓ ఆసుపత్రి ప్రారంభించారు. ఈ ఆసుపత్రి ప్రాచీన గ్రంథాలకు కాయకల్ప చికిత్స చేసి, వాటిని పాడవకుండా కాపాడగలిగారు. కొన్ని రకాల రసాయనిక పదార్థాలను ఉపయోగించటం వల్ల చెదపురుగులు పుస్తకాల జోలికే రావు. ఇప్పటికి దాదాపు మూడు వేల ప్రాచీన గ్రంథాలు ఇలా చికిత్స పొందాయట !

'అన్వేషి' [హైదరాబాదు]


'షాంపూ బేస్‌డ్'
పౌడర్ హెయిర్ డై ఇదొక్కటే
గోద్రెజ్
ఏరకంగా చూసినా మేలైనదే!




గోద్రెజ్ పౌడర్ హెయిర్ డై

☐ దానంతట అదే పాకుతుంది — ఎందుకంటే, యిది షాంపూ బేస్‌డ్ గనక
☐ వాడటమెంతో తేలిక — ఎందుకంటే, దీన్ని కలిపిన తర్వాత అంటుకోదు గనక
☐ జుట్టును ఒద్దిగ్గా ఉంచుతుంది — ఎందుకంటే, జుట్టుకు హాని చేసే పదార్థాలు దీన్లో ఏమీ లేవు గనక
☐ జుట్టును ప్రకృతి సహజమైన తీరులో నల్లబరుస్తుంది — ఎందుకంటే, భారతదేశపు వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని తయారుచేసారు గనక
☐ ఖరీదులో పొదుపైనది — ఎందుకంటే, యిది ఎక్కువ కాలం మన్నుతుంది, మరి జుట్టుపైన ఆ రంగు ఎక్కువ కాలం నిలిచివుంటుంది గనక

గోద్రెజ్
'షాంపూ బేస్‌డ్'
పౌడర్ హెయిర్ డై




నమ్మదగ్గది-ఎందుకంటే గోద్రెజ్ వారిది.

Mudra: B: G: 5375: TEL